

తొలివెలుగు జాతీయపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 9491134365

TGTEL/26/A6221

# తొలివెలుగు

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. జాతీయపత్రిక
TOLE VELUGGU JATIYAPATRIKA

విలేకరులు కావలెను
తొలివెలుగు జాతీయపత్రికలో పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9491134365



| యాదాద్రిభువనగిరి | సంపుటి : 01 | సంచిక: 65 | గురువారం | 1. అక్టోబర్ 2026 | ఎడిటర్: యంజాల ప్రవీణ్ | పేజీలు: 8 | వెలరూ. . 2/ |
|---|---|---|---|---|---|---|---|
| Yadadri Bhuvangiri | Volume: 01 | Issue. 65 | Thursday | 1.10.2026 | Editor: Yamjala Praveen | pages: 8 | cost. 2/ |



## సింగరేణి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలి

- రాజస్థాన్‌కు 800 మెగావాట్ల కేటాయింపుపై అభ్యంతరం
- రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అయ్యే విద్యుత్ తెలంగాణకే వినియోగించాలి
- రైతులకు 24 గంటల విద్యుత్ హామీ ఏమైంది?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు



2

## టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారినా మా విధానం మారదు

- జాతీయ స్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతోనే పార్టీ పేరు మార్పు
- రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు
- బీజేపీ, కాంగ్రెస్ విధానాలతో ప్రజలు విసిగి పోయారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





## బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల.. ఉరిసిల్లగా మారింది

సిరిసిల్ల గడిల మీద గురిపెడదాం

### వలసలు, ఆత్మహత్యలు ఆగలేదు.. జీవితాలు మారలేదు

- కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు
- తెలంగాణను సంక్షేమం, అభివృద్ధి, వికాసం వైపు నడిపిస్తున్నాం
- చేనేత రంగానికి రెండున్నరేళ్లలో రూ.1,751 కోట్లు
- గల్ఫ్‌లో కార్మికులు మృతి చెందితే కుటుంబాలకు రూ.5 లక్షలు
- సిరిసిల్ల నేతన్నల నైపుణ్యానికి గుర్తింపు
- ప్రజాపాలన-ప్రగతి బాట కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.345.78 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

> సిరిసిల్ల గడిల మీద గురిపెడదాం. ఫిరంగులమై పేలుదాం. సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం ఇదే మన ప్రతిజ్ఞ. రాబోయే ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపాలి. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. గతంలో కవిత ఓడితే వెంటనే కేసీఆర్ మండలి సభ్యురాలిని చేశారు. నేను సీఎం అయితే తెలంగాణ కోసం పోరాడిన విజయశాంతిని మండలి సభ్యురాలిని చేశా. కుటుంబ పాలన కావాలా? అధికార దర్పం కావాలా? ఆలోచించాలి. నాటి జోడీ వైఎస్, డీఎస్ అయితే ఈనాటి జోడీ రేవంత్, మహేశ్. రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాం.
> – సీఎం రేవంత్‌రెడ్డి

**సిరిసిల్ల:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల ఉరిసిల్లగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతమైన సిరిసిల్ల.. బీఆర్ఎస్ పాలనలో సామాజిక సమస్యలకు నిలయంగా మారిందని విమర్శించారు. కార్మికుల కన్నీళ్లు, మగ్గం చప్పుళ్లు, సంఘాల ఆందోళనలకు సిరిసిల్ల కేంద్రంగా మారిందని అన్నారు. బీఆర్ఎస్ పాలకులే సిరిసిల్లను సమస్యలకు నిలయంగా మార్చారని ఆరోపించారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన 'ప్రజాపాలన–ప్రగతి బాట' కార్యక్రమంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

2009 నుంచి ఆరుసార్లు సిరిసిల్ల ప్రజలు కేటీఆర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించినా.. నేతన్నల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులను ఎందుకు అడ్డుకోలేకపోయారని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో మాజీ సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మానేరు ఇసుకను దోచుకుని కేసీఆర్ బంధువులు రవీందర్‌రావు, సంతోష్ రావు, కేటీఆర్ వేల కోట్లు సంపాదించారని ఆరోపణలు చేశారు. ముంపు బాధితుల ప్యాకేజీ పేరుతో ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని విమర్శించారు. ముంపులో ఇల్లు కోల్పోయిన సంతోష్‌రావు రూ.10 వేల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు సిరిసిల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం రూ.345.78 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. నేతన్న బజార్, యంగ్ ఇండియా పాఠశాలలు, సిరిసిల్ల, కొనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణంతో పాటు వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు ఇందులో ఉన్నాయి. వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు.సిరిసిల్ల, వేములవాడలో ఆర్డీవో కార్యాలయాలు, తంగళ్లపల్లి, వీర్నపల్లిలో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వేములవాడ రూరల్, రుద్రంగిలో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పెద్దూరులో ఇందిరా మహిళా శక్తి భవన్‌ను ప్రారంభించారు.

#### కేంద్రంతో సహకార ధోరణి

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం తరువాయి 2లో

2

## ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఉద్యోగులదే కీలక పాత్ర



- సంక్షేమ పథకాల అమలులో బాధ్యతగా వ్యవహరించాలి
- సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు వేదిక కావాలి
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

> ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరాలంటే ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉద్యోగులే వారధులని, వారే ప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.




## ఫ్లైదుబాయ్ విమానంలో కత్తిపోటు

### కెప్టెన్‌పై కో–పైలట్ దాడి

2

- 180 మంది ప్రయాణికుల్లో తీవ్ర భయాందోళనలు
- కాక్‌పిట్‌లో ఘర్షణ.. ఇద్దరు పైలట్లకు గాయాలు
- విమానాన్ని సురక్షితంగా సౌదీలో ల్యాండ్ చేసిన ఆఫ్‌డ్యూటీ పైలట్లు
- కెప్టెన్ భారతీయుడని ఇజ్రాయెల్ మీడియా కథనాలు

> దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో కత్తితో దాడి ఘటన కలకలం రేపింది. విమానం గగనతలంలో ఉండగా కో–పైలట్.. కెప్టెన్‌పై కత్తితో దాడి చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఏమైనా ఉందా? అనే కోణంలో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## రబీ పంటలకు పెరిగిన మద్దతు ధరలు

2

- గోధుమల ఎంఎస్పీ రూ.2,610కి పెంపు
- ఆవాలకు రూ.413.. కుసుమలకు రూ.675 పెరుగుదల
- రైతులకు ఉత్పత్తి వ్యయంపై 50 శాతానికి పైగా లాభం కల్పించేలా నిర్ణయం
- గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశకు రూ.1.86 లక్షల కోట్లు
- కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్






## పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం

- విజయవాడలో 26,401 కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ
- 707 ఎకరాల భూమిపై హక్కులు.. విలువ రూ.28,112 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి నిరంతరం
- పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



## ట్రంప్‌తో మోడీ ఫోన్ సంభాషణ

2

### వాణిజ్యం, రక్షణపై చర్చలు

- ద్వైపాక్షిక సహకారంపై సమీక్ష వాణిజ్య ఒప్పందం సహా కీలక రంగాలపై చర్చ
- ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇరువురు నేతల మంతనాలు



## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లే కావాలి

2

- ఎస్ఐఆర్‌కు ముందున్న ఓటర్ల జాబితానే భవిష్యత్ ఎన్నికల్లో ఉపయోగించాలి
- అర్హులైన ఓటర్లను తొలగించే ముందు నోటీసు, అప్పీల్‌కు అవకాశం ఉండాలి
- 13.3 కోట్ల పేర్లు తొలగించడం దారుణం
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

2

## ఎస్ఐఆర్ ప్రక్రియలో వేగం పెంచాలి

- ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ధ్రువపత్రాలు సేకరించాలి
- బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉండేలా చూడాలి
- సీఈవో సుదర్శన్‌రెడ్డి

## బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల..
# ఉరిసిల్లగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

సహకరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఎన్నికల సమయంలోనే రాజకీయ విభేదాలు ఉంటాయని, మిగతా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం కేంద్రం వద్దకు ఎన్ని సార్లయినా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఆరు నెలల్లో 170 ఎకరాల కంటోన్మెంట్ రహదారికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, బేగంపేట రన్‌వే కింద నుంచి టన్నెల్ ద్వారా రహదారి నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల కేంద్ర నిధులు సాధించుకున్నామని చెప్పారు.

## సింగరేణి విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలి

**హైదరాబాద్:** సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణలో భాగంగా ఉత్పత్తి కానున్న 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు కేటాయిస్తూ చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని విమర్శించారు.
మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణ ద్వారా ఉత్పత్తి కానున్న విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును సింగరేణి గనుల నుంచి, నీటిని గోదావరి నది నుంచి సమకూర్చుకుంటున్నారని పేర్కొన్నారు. ప్లాంట్‌కు అవసరమైన భూమి కూడా తెలంగాణదేనని గుర్తుచేశారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను తెలంగాణ అవసరాలకు వినియోగించకుండా మరో రాష్ట్రానికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వ్యయంతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడటం సరికాదని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు కూడా విద్యుత్ అందించలేని పరిస్థితి కల్పించిందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని హరీశ్‌రావు కోరారు. రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసి, సింగరేణి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకే వినియోగించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు.

## టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారినా
# మా విధానం మారదు

**హైదరాబాద్:** పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతాలు, ఆలోచనా విధానం, నాయకత్వంలో మార్పు ఉండబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పేరు మార్చుకున్నంత మాత్రాన వ్యక్తిత్వం మారిపోదని వ్యాఖ్యానించారు. ''నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?'' అని ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన పార్టీ పేరు మార్పు వెనుక ఉద్దేశాన్ని వివరించారు. తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో విజయాలు సాధిస్తున్నప్పుడు, తెలుగు నేలపై ఆవిర్భవించిన రాజకీయ పార్టీ జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకూ విస్తరించాలనే లక్ష్యంతోనే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినట్లు తెలిపారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని వ్యాఖ్యానించారు. తదుపరి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌నే ప్రజలు కోరుకుంటున్నారని, తాను ఆ పదవిని ఆశించడం లేదని స్పష్టం చేశారు.
బీజేపీ, కాంగ్రెస్ విధానాలపై కేటీఆర్ విమర్శలు చేశారు. మతం ఆధారంగా దేశాన్ని విభజించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య విభేదాలు సృష్టించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే రెండు జాతీయ పార్టీల వైఖరని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన పరిశోధనలో వెల్లడైన అంశాలను పలువురు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని వ్యాఖ్యానించారు. అయితే, ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీ యువతతో మమేకమవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో
# వేగం పెంచాలి



**హైదరాబాద్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను సేకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు పూర్తయిన ఓటర్ల విచారణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణ అవసరం లేదని భావించిన సందర్భాల్లోనూ సంబంధిత ఓటర్ల వద్దకు వెళ్లి.. ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాల్లో ఏదో ఒకదాన్ని స్వీకరించి అప్‌లోడ్ చేయాలని సూచించారు. ధ్రువపత్రాల సేకరణ, అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వొద్దన్నారు.

### సూపర్‌వైజర్లు కూడా ఇంటింటికీ..

బీఎల్‌వోలతోపాటు సూపర్‌వైజర్లు కూడా ఇంటింటికీ వెళ్లి ప్రక్రియను పర్యవేక్షించాలని సీఈవో ఆదేశించారు. కొత్తగా ఓటరు నమోదుకు, అభ్యంతరాలకు వస్తున్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం పక్కాగా పరిశీలించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మనుచౌదరితో కలిసి మూసాపేట, హాబీబ్‌నగర్, ప్రగతినగర్‌లో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సుదర్శన్‌రెడ్డి తనిఖీ చేశారు. బీఎల్‌వోలు ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాలు, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం




**విజయవాడ:** సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి పంటలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.లక్ష కోట్ల మేర పెట్టుబడులు పెడుతున్నామని చెప్పారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. విజయవాడలో 707 ఎకరాల్లోని 26,401 కుటుంబాలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ భూముల విలువ సుమారు రూ.28,112 కోట్లు ఉంటుందని చెప్పారు. విశాఖపట్నం, మంగళగిరిలోనూ ఇప్పటికే పట్టాలు పంపిణీ చేశామని, తాజా కార్యక్రమంతో కలిపి సుమారు 60 వేల కుటుంబాలకు భూమిపై హక్కులు కల్పించామని పేర్కొన్నారు. మొత్తం భూముల విలువ సుమారు రూ.52 వేల కోట్లు ఉంటుందని తెలిపారు. ఇంటి పట్టా పేద ప్రజల దశాబ్దాల కల అని సీఎం అన్నారు. పట్టాల కోసం కొందరు 40, 50 ఏళ్లుగా ఎదురుచూశారని చెప్పారు. అభ్యంతరాలు లేని చోట్ల పేదలకు ఇంటి పట్టాలు అందిస్తామని తెలిపారు. పేదలు సొంతింట్లో భద్రంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే పట్టాలను భద్రంగా ఉంచుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. భూ రికార్డులను ప్రక్షాళన చేసి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో ప్రజల్లో ఆస్తి వివాదాలు సృష్టించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ రాజముద్రతో పట్టాలు అందిస్తోందన్నారు. ఇంటి పట్టాల పంపిణీని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా పేదలకు పట్టాలు ఇస్తూనే ఉంటామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్టిసీమను పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరు అందించామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీరు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైకుంఠపురం, చోడవరం బ్యారేజీలు పూర్తయితే విజయవాడకు తాగునీటి సమస్య మరింత తగ్గుతుందని చెప్పారు. రైల్వే బ్రిడ్జి, ప్రకాశం బ్యారేజీ మధ్య మరో వంతెన నిర్మాణం చేపడతామని తెలిపారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాదిలో నీటి కొరతను తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెల మొదటి తేదీనే పింఛను అందిస్తున్నామని సీఎం తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, భవిష్యత్తులో మహిళల కోసం ఏసీ బస్సులు కొనుగోలు చేస్తామని చెప్పారు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ఖర్చులు తగ్గి.. ఆదాయం పెరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. పీ–4 విధానం ద్వారా పేద కుటుంబాలకు తోడ్పాటు అందించే కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పేదలందరికీ ఇల్లు, ఇంటి స్థలం, తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. రాబోయే పాతికేళ్లలో రాష్ట్రం వేసే ప్రతి అడుగు కీలకమని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల మద్దతు అవసరమని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# చాక్లెట్ ట్యూబుల్లో డ్రగ్స్

- శంషాబాద్‌లో రూ.24.5 కోట్ల కొకైన్ పట్టివేత

**హైదరాబాద్:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. దోహా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ ప్రయాణికుడి బ్యాగేజీలో దాచిన 4.09 కిలోల కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.24.5 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రయాణికుడి బ్యాగేజీలో కొకైన్ ఉన్నట్లు అందిన సమాచారంతో డీఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 387 గ్రాముల బరువుగా పేర్కొన్న ఏడు డార్క్ చాక్లెట్ ట్యూబులను గుర్తించారు. వాటి వాస్తవ బరువులో తేడా ఉండటంతో అనుమానం వచ్చిన అధికారులు ట్యూబులను తెరిచి పరిశీలించారు. చాక్లెట్లతో పాటు వాటిలో దాచిన 207 క్యాప్సూల్స్ బయటపడ్డాయి. వాటిలో తెల్లటి పొడి పదార్థం ఉండటంతో నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా కొకైన్‌గా నిర్ధారణ అయింది. మొత్తం 4 కిలోల 9 గ్రాముల కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ.. డ్రగ్స్ ముఠాలు కొత్త మార్గాలను ఎంచుకుంటున్నాయి. యాప్‌లు, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా డ్రగ్స్ ఆర్డర్లు తీసుకుంటున్నట్లు దర్యాప్తులో వెల్లడవుతోంది.

# ట్రంప్‌తో మోదీ ఫోన్ సంభాషణ




**న్యూఢిల్లీ:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో సంభాషించారు. భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో చోటు చేసుకుంటున్న పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలు తదితర రంగాల్లో పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన సహకారంపై చర్చించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలతోపాటు ప్రపంచ శాంతి, భద్రతకు సంబంధించిన అంశాలపైనా అభిప్రాయాలు పంచుకున్నారు. ట్రంప్‌తో జరిగిన సంభాషణ ఫలవంతంగా సాగిందని మోదీ 'ఎక్స్'లో తెలిపారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలు తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించినట్లు పేర్కొన్నారు. భారత్–అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు సన్నిహిత సంప్రదింపులు కొనసాగించాలని మోదీ, ట్రంప్ అంగీకరించారు. పరస్పర సంబంధాలకు సంబంధించిన అంశాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా చర్చించారు.

### ట్రేడ్ డీల్‌పైనా కొనసాగుతున్న చర్చలు

భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించే దిశగా ఇరుదేశాలు కొంతకాలంగా చర్చలు జరుపుతున్నాయి. జూన్‌లో ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా మోదీ, ట్రంప్ భేటీ అయ్యారు. అప్పట్లో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా జరుగుతున్న చర్చల్లో పురోగతిని ఇరువురు నేతలు స్వాగతించారు. సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందం కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు.తాజా ఫోన్ సంభాషణలోనూ వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలు సహా ద్వైపాక్షిక సహకారంలోని పలు అంశాలను సమీక్షించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మోదీ, ట్రంప్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ప్రోత్సహించేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతోపాటు పరస్పర ప్రయోజనాలున్న రంగాల్లో సహకారాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. ఇరువురు నేతలు భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని అంగీకరించినట్లు పీఎంఓ తెలిపింది.

## ఈవీఎంలు వద్దు..
# బ్యాలెట్ పేపర్లే కావాలి

**న్యూఢిల్లీ:** ఇకపై దేశంలో ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను భవిష్యత్ ఎన్నికలకు ఉపయోగించాలని కోరారు. బుధవారం దిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో 13.3 కోట్ల మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఖర్గే ఆరోపించారు. ఇది ప్రజల ప్రజాస్వామ్య హక్కును దెబ్బతీసే పరిణామమని అన్నారు. అర్హత కలిగిన ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు సరైన నోటీసు ఇవ్వాలని, తొలగింపునకు కారణాలను తెలియజేయడంతోపాటు అప్పీల్ చేసుకునే సమర్థవంతమైన వ్యవస్థ ఉండాలని డిమాండ్ చేశారు.18 ఏళ్లు నిండిన యువత, తొలిసారి ఓటు వేయబోయే వారికి ఓటరు నమోదును సులభతరం చేయాలని సూచించారు. 'ఒక వ్యక్తి–ఒక ఓటు–ఒక విలువ' సూత్రాన్ని పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఖర్గే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని కోరారు. రెండు ఎన్నికల కమిషనర్లు ఎస్ఐఆర్ సంబంధిత చర్యలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పరిశోధనాత్మక కథనం పేర్కొంది. ఈ అంశంపై ఎన్నికల సంఘం మాత్రం కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు, సూచనలు ఉండటం సంస్థాగత చర్చల్లో భాగమేనని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం తన నిర్ణయాలు చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపింది.

### మోదీ, షాపైనా విమర్శలు

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని ప్రస్తావిస్తూ.. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తేలా నిబంధనలు రూపొందించారని ఆరోపించారు. మోదీ, అమిత్‌షా రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తున్నారన్నది తన అభిప్రాయమని పేర్కొన్నారు.

### ఉమ్మడి కార్యాచరణకు పిలుపు

ఓటు హక్కు వంటి ప్రాథమిక ప్రజాస్వామ్య అంశాలపై ఇండియా కూటమి ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోవాలని ఖర్గే సూచించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కూటమి నేతలు నిర్ణయించినట్లు తాజా నివేదికలు పేర్కొన్నాయి.ఈ సమావేశానికి ఖర్గేతోపాటు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ తదితర ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. కొన్ని భాగస్వామ్య పార్టీలు సమావేశానికి గైర్హాజరయ్యాయి.

# ఫ్లైదుబాయ్ విమానంలో కత్తిపోటు



**టెల్అవీవ్:** దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో కత్తితో దాడి ఘటన కలకలం రేపింది. విమానం గగనతలంలో ఉండగా కో–పైలట్.. కెప్టెన్‌పై కత్తితో దాడి చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఏమైనా ఉందా? అనే కోణంలో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. విమానంలో సుమారు 180 మంది ప్రయాణికులు ఉన్నారు. దుబాయ్ నుంచి టేకాఫ్ అయిన దాదాపు రెండున్నర గంటల తర్వాత కాక్‌పిట్‌లో కెప్టెన్, కో–పైలట్ మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. కో–పైలట్ ఉన్నట్టుండి కెప్టెన్‌పై కత్తితో దాడి చేసినట్లు సమాచారం. కాక్‌పిట్ నుంచి శబ్దాలు వినిపించడంతో ఆఫ్‌డ్యూటీలో ఉన్న ఇద్దరు పైలట్లు, కొందరు ప్రయాణికులు అక్కడికి చేరుకుని కో–పైలట్‌ను అడ్డుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో కెప్టెన్, కో–పైలట్ గాయపడినట్లు సమాచారం. కాక్‌పిట్‌లో రక్తపు మరకలు కనిపించినట్లు ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. అనంతరం ఆఫ్‌డ్యూటీలో ఉన్న ఇద్దరు పైలట్లు విమానాన్ని అదుపులోకి తీసుకుని సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొంది.

### కెప్టెన్ భారతీయుడేనా?

దాడికి గురైన కెప్టెన్ భారతీయుడని ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించాయి. కో–పైలట్‌తో ఆయన పోరాడి విమానాన్ని అదుపులో ఉంచడంతో 180 మంది ప్రయాణికులు రక్షించబడ్డారని ఆ కథనాల్లో పేర్కొన్నారు. అయితే కెప్టెన్ భారతీయుడనే విషయంపై ఇప్పటివరకు అధికారిక ధ్రువీకరణ వెలువడలేదు. దాడికి పాల్పడిన కో–పైలట్ ఒమన్ జాతీయుడని కొన్ని ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపైనా అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. ఇజ్రాయెల్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు లేని నేపథ్యంలో టెల్అవీవ్‌కు వెళ్తున్న విమానంలో ఒమన్ పౌరుడు కో–పైలట్‌గా ఎలా ఉన్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయనకు ద్వంద్వ పౌరసత్వం ఉండొచ్చన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. విమాన సిబ్బంది పౌరసత్వం, భద్రతా తనిఖీలు, ఘటనకు దారితీసిన కారణాలపై ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఉగ్ర కోణంలోనూ విచారణ జరుగుతున్నట్లు కథనాలు పేర్కొన్నాయి.

## ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో
# ఉద్యోగులదే కీలక పాత్ర



**కరీంనగర్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరాలంటే ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉద్యోగులే వారధులని, వారే ప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలను కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని అధికారులకు సూచించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సమష్టి సహకారంతోనే ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, ప్రజలకు సేవలు అందిస్తూనే వాటిపై దృష్టి సారించాలని చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 10.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు నాలుగు కోట్ల మంది ప్రజలకు సేవలందిస్తున్నారని వివరించారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఉద్యోగులు ఇంత పెద్ద జనాభాకు సేవలు అందించడం సవాలుతో కూడుకున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, విమర్శలు ఎదురైనా అందులో ఉద్యోగుల పనితీరు కీలకమని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టాలు రూపొందించి, నిధులు కేటాయించినప్పటికీ వాటి ప్రయోజనాలను అర్హులకు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపైనే ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేదల సమస్యలకు పరిష్కారం చూపేలా కలెక్టరేట్ కార్యాలయాలు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంటలకు పెరిగిన మద్దతు ధరలు



**న్యూఢిల్లీ:** ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు, దేశీయ–అంతర్జాతీయ ధరల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ రబీ పంటల కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం 2027–28 రబీ మార్కెటింగ్ సీజన్‌కు ఆరు పంటల ఎంఎస్పీ పెంపునకు ఆమోదం తెలిపింది. రైతులకు ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం అదనపు ఆదాయం లభించేలా ధరలను నిర్ణయించినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తాజా నిర్ణయంతో గోధుమలఎంఎస్పీ క్వింటాలుకు రూ.25 పెరిగి రూ.2,610కి చేరింది. గోధుమల ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ.1,264గా ఉందని, దానికి రెట్టింపు కంటే ఎక్కువగా ఎంఎస్పీ నిర్ణయించామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. బార్లీ ఎంఎస్పీ రూ.2,150 నుంచి రూ.2,286కి పెరిగింది. శనగల ఎంఎస్పీ క్వింటాలుకు రూ.5,875 నుంచి రూ.5,958కు చేరింది. మసూర్ పప్పు మద్దతు ధర రూ.390 పెరిగి రూ.7,390కి చేరింది. ఆవాల ఎంఎస్పీ రూ.6,200 నుంచి రూ.413 పెరిగి రూ.6,613కి చేరింది. కుసుమల మద్దతు ధర రూ.6,540 నుంచి రూ.675 పెరిగి రూ.7,215కు చేరింది. 2027–28 మార్కెటింగ్ సంవత్సరంలో 324 లక్షల టన్నుల ధాన్యానికి రైతులకు చెల్లించే మొత్తం విలువ సుమారు రూ.90,962 కోట్లుగా ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సులు, ఉత్పత్తి వ్యయం, ఎల్‌నినో ప్రభావంపై ఆందోళనలు, దేశీయ–అంతర్జాతీయ ధరల ధోరణులను పరిగణనలోకి తీసుకుని ఎంఎస్పీలను ప్రతిపాదించినట్లు కేంద్రం తెలిపింది.

### ఢిల్లీలో ఏఐ ట్రాఫిక్ వ్యవస్థ

ఢిల్లీలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ITMS) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో దిల్లీ పోలీసులు ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను కవర్ చేయనుంది. 24 నెలల్లో మూడు దశల్లో ప్రాజెక్టును అమలు చేసి, అనంతరం ఐదేళ్లపాటు నిర్వహణ చేపట్టనున్నారు.

### గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు భారీగా నిధులు

పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంలో భాగంగా గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ దశకు రూ.1.86 లక్షల కోట్ల వ్యయం చేయనున్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలన్న లక్ష్యానికి ఈ ప్రాజెక్టు కీలకం కానుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను తరలించేలా అంతర్రాష్ట్ర ప్రసార వ్యవస్థను (InSTS) బలోపేతం చేయనున్నారు. గ్రిడ్, స్మార్ట్‌గ్రిడ్ మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు బ్యాటరీ నిల్వ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది.



## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- పుష్పమ్మ భౌతికకాయానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి
- మురళి కుటుంబ సభ్యులకు పరామర్శ

**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి:** బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు గంగాధర మురళి మాతృమూర్తి పుష్పమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని పుష్పమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు సిద్ధగోని లింగస్వామి, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, జాల ఝాన్సీ శ్రీశైలం, సిద్ధగోని నర్మదా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన దృష్టితోనే అద్భుత కళారూపాలు

- 265 మంది చేనేత కళాకారులకు ఉచితంగా కళ్లద్దాల పంపిణీ
- దక్కన్ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం
- ఏడీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి :** చేనేత కళాకారులకు స్పష్టమైన దృష్టితోనే అద్భుతమైన కళారూపాలు సాధ్యమవుతాయని జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక డైహౌస్‌లో బుధవారం హైదరాబాద్ దక్కన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛమైన దృష్టి - మెరుగైన భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 265 మంది చేనేత కళాకారులకు ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సన్నటి నూలుతో సున్నితమైన నేత పనులు చేసే కళాకారులకు కంటి చూపు చాలా కీలకమని, వారికి ఉచితంగా పరీక్షలు చేసి నాణ్యమైన అద్దాలు అందించడం అభినందనీయమన్నారు. దక్కన్ రోటరీ క్లబ్ అధ్యక్షురాలు సిమ్రాన్ మైని మాట్లాడుతూ... అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పోచంపల్లి కళాకారుల సంక్షేమం కోసం బైన్ ప్రోక్లైన్ సంస్థ ప్రతినిధి డాక్టర్ జయంత చెల్లా సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా వైద్యాధికారి మనోహర్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షురాలు అని ఖాత్రి, శ్రీకాంత్, మండల వైద్యాధికారి శ్రీవాణి, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, సహకార సంఘ ప్రధాన కార్యదర్శి సూరపల్లి శ్రీనివాస్, కోశాధికారి కోడి బిక్షపతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం

- వలిగొండలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం
- ఆదాయ వ్యయాలు, బకాయిల వసూలుపై క్షుణ్ణంగా సమీక్ష
- సకాలంలో రుణాలు, ఎరువులు అందిస్తామన్న చైర్మన్ గరిసె రవి

**తొలివెలుగు, వలిగొండ :** రైతుల సంక్షేమమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ప్రధాన లక్ష్యమని సొసైటీ చైర్మన్ గరిసె రవి పేర్కొన్నారు. వలిగొండ పీఏసీఎస్ అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆరు నెలల కాలానికి సంబంధించిన ఆదాయ వ్యయాలు, పాత బకాయిలు, రైతులకు అందించిన రుణాలు, ఎరువులు, విత్తనాల సరఫరా తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం చైర్మన్ గరిసె రవి మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించడంలో పీఏసీఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. బాకీలు ఉన్న రైతులు తమ బకాయిలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. గత ఆరు నెలల్లో జరిగిన ఖర్చులు, వసూలైన బకాయిలు, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలను సొసైటీ సీఈఓ సభలో వివరించారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు, స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, పాశం సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ మలుగ మాధవి, బత్తిని లింగయ్య గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, పీఏసీఎస్ సీఈఓ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# పోచంపల్లి ఇక్కత్‌కు అంతర్జాతీయ ఖ్యాతి

- పూర్తి స్థాయి పర్యాటక హబ్‌గా అభివృద్ధి
- గోవా, కేరళ తరహాలో ప్రత్యేక గైడ్ల వ్యవస్థ
- నకిలీ చీరలకు చెక్ పెట్టేలా వస్త్రాలకు హోలోగ్రామ్
- యాదాద్రి కలెక్టర్ అనురాగ్ జయంతి



**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి :** పోచంపల్లి ఇక్కత్ చేనేతకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు పోచంపల్లిని పూర్తి స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. చేనేత కళాకారుల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకుంటూనే, పర్యాటకులను ఆకర్షించే విధంగా మౌలిక వసతులు, పర్యాటక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. పోచంపల్లి ఇక్కత్ చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో ఉన్న ప్రత్యేక గుర్తింపును మరింత విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యాటకులు పోచంపల్లికి వచ్చినప్పుడు ఇక్కత్ చేనేత తయారీ విధానం, కళాకారుల నైపుణ్యం, స్థానిక సంస్కృతి గురించి తెలుసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**ప్రత్యేక గైడ్ల వ్యవస్థ:**
పర్యాటకులకు మెరుగైన సేవలు అందించేందుకు గోవా, కేరళ రాష్ట్రాల్లో అమలవుతున్న తరహాలో పోచంపల్లిలోనూ ప్రత్యేక గైడ్ల వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందిన గైడ్లు పర్యాటకులకు పోచంపల్లి చేనేత విశిష్టత, తయారీ ప్రక్రియ, చారిత్రక నేపథ్యాన్ని వివరించేలా వ్యవస్థను రూపొందించనున్నట్లు చెప్పారు.

**నకిలీ ఉత్పత్తులకు అడ్డుకట్ట:**
పోచంపల్లి ఇక్కత్ పేరుతో నకిలీ చీరలు, వస్త్రాలు విక్రయించకుండా చర్యలు తీసుకోనున్నట్లు అనురాగ్ జయంతి తెలిపారు. అసలైన ఇక్కత్ ఉత్పత్తులను గుర్తించేలా ప్రతి వస్త్రానికి ప్రత్యేక హోలోగ్రామ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల వినియోగదారులకు అసలు ఉత్పత్తిపై నమ్మకం పెరగడంతో పాటు చేనేత కళాకారులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పోచంపల్లి చేనేతకు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత ఆదరణ కల్పించడం, కళాకారుల ఆదాయాన్ని పెంచడం, పర్యాటక రంగంతో చేనేతను అనుసంధానం చేయడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

# యువమోర్చా నూతన కమిటీ నియామకం

- జిల్లా ఉపాధ్యక్షుడిగా బుంగమట్ల మహేష్
- మండల అధ్యక్షుడిగా మైసొల్ల చిన్న మచ్చగిరి
- యువత సమస్యలపై పోరాడతామన్న నూతన బాధ్యులు

**తొలివెలుగు, వలిగొండ :** భారతీయ జనతా పార్టీ యువమోర్చా (బీజేవైఎం) జిల్లా, మండల కమిటీల్లో నూతన నియామకాలు చేపట్టినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్ ప్రకటించారు. వలిగొండ మండలానికి చెందిన బుంగమట్ల మహేష్‌ను జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా, మైసొల్ల చిన్న మచ్చగిరిని వలిగొండ మండల యువమోర్చా అధ్యక్షుడిగా నియమించారు. తమ నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూర్ అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్‌లతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు నూతనంగా నియమితులైన మహేష్, చిన్న మచ్చగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడతామని, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





# సేవాదళ్ మండల అధ్యక్షుడు నగేష్‌కు ఘన సన్మానం

**తొలివెలుగు, రాజాపేట :** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గొడిశెల నగేష్‌ను బుధవారం ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. నగేష్ స్వగ్రామమైన దూదివెంకటపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నడిమింటి నరేష్, ఉపసర్పంచ్ ఇరగదిండ్ల వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాదళ్ మండల అధ్యక్షుడిగా నియమితులైన నగేష్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మాకు బస్సు సౌకర్యం కల్పించండి

- రాజాపేట గాంధీ చౌరస్తాలో విద్యార్థుల స్వచ్ఛంద నిరసన
- కొండేటి చెరువు ట్రిప్పు బస్సు రాకపోవడంతో తీవ్ర అవస్థలు
- స్పందించాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి



**తొలివెలుగు, రాజాపేట :** పాఠశాలకు వెళ్లేందుకు సకాలంలో బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాజపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు లేకుండానే బుధవారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో విద్యార్థులు స్వచ్ఛందంగా రోడ్డెక్కి నిరసన తెలిపారు. మండలంలోని పుట్టగూడెం గ్రామం నుంచి రాజపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు నిత్యం విద్యార్థులు చదువుకోవడానికి వస్తుంటారు. సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కొండేటి చెరువు ట్రిప్పు బస్సు ద్వారా రాకపోకలు సాగించేవారు. అయితే బుధవారం బస్సు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందికి గురైన విద్యార్థులు గాంధీ చౌరస్తాకు చేరుకుని 'రావాలి రావాలి బస్సు రావాలి' అంటూ నినాదాలు చేశారు. ప్రతిరోజూ సమయానికి బస్సులు లేకపోవడంతో పాఠశాలలకు వెళ్లడం, తిరిగి ఇళ్లకు చేరుకోవడం కష్టంగా మారుతోందని వాపోయారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు నడపాలని, తమ రవాణా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## ఆరోగ్యంపై పారిశుద్ధ్య కార్మికులు శ్రద్ధ వహించాలి

- కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు
- ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్

**తొలివెలుగు, చిట్యాల :** ఉచిత వైద్య శిబిరాలను పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ కోరారు. 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. అనునిత్యం పట్టణ పరిశుభ్రత కోసం శ్రమించే కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కమిషనర్ గురులింగం, కౌన్సిలర్లు బొబ్బల సందీపారెడ్డి, గాలి యాదమ్మ లింగయ్య, ఏర్పుల పరమేష్, ఎస్.కె. షబానా అజీమ్, కోనేటి ఎల్లయ్య, కో-ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, షేహజాది ఇబ్రహీం, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.



# భూభారతి పోర్టల్‌లో భూముల బదలాయింపుపై అనుమానాలు!

- రైతుల ప్రమేయం లేకుండానే పట్టా భూములు ఇతరుల పేర్లకు మార్పు?
- చల్లూరులో రెండు భూముల బదలాయింపుపై తహసీల్దార్ నివేదిక
- వివరాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు నివేదన

**తొలివెలుగు, రాజాపేట :** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో భూభారతి పోర్టల్‌లో భూముల వివరాల బదలాయింపుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పట్టాదారుల నుంచి ఎలాంటి లావాదేవీ, దరఖాస్తు లేకుండానే భూములు ఇతరుల పేర్లకు బదలాయించినట్లు గుర్తించిన అధికారులు ఈ వ్యవహారంపై భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి నివేదిక సమర్పించారు. రాజాపేట తహసీల్దార్ జి. రవికిరణ్ కుమార్ సమర్పించిన నివేదికలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నివేదిక ప్రకారం.. చల్లూరు గ్రామంలోని సర్వే నంబర్ 319/ఈ 9/1లో 1.32 ఎకరాలు బింగి మల్లయ్య పేరుపై ఉండగా, 2026 ఆగస్టు 21న ఎలాంటి లావాదేవీ లేదా భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు లేకుండానే బింగి కరుణాకర్ పేరుకు బదలాయింపు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ మార్పు భూభారతి పోర్టల్‌లోని ఎన్‌కంబరెన్స్ వివరాల్లో ప్రతిబింబించినట్లు నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా సర్వే నంబర్ 329/ఏ/2లో 4.09 ఎకరాలు ప్రొద్దుటూరి జ్ఞానేశ్వర్ పేరుపై ఉండగా, ఆగస్టు 21న అదే భూమి బింగి కరుణాకర్ పేరుకు మారినట్లు అధికారులు గుర్తించారు. ఈ బదలాయింపుకు సంబంధించి అసలు పట్టాదారు ఎలాంటి లావాదేవీ లేదా దరఖాస్తు చేయలేదని నివేదికలో పేర్కొన్నారు. అంతేకాకుండా, వివరాల పరిశీలనలో ప్రొద్దుటూరి జ్ఞానేశ్వర్ మృతి చెందినట్లు వెల్లడైంది.

**కొనుగోలు చేసిన భూములు పాస్‌బుక్‌లో కనిపించలేదా?**

మరోవైపు బింగి కరుణాకర్ ఆగస్టు 21న సర్వే నంబర్ 108/64/2లో 0.01 ఎకరం మహేశ్వర్ లక్ష్మి నుంచి డాక్యుమెంట్ నంబర్ 1069/2026 ద్వారా, సర్వే నంబర్ 402/ఈ/1/2లో 0.01 ఎకరం భవాని నుంచి డాక్యుమెంట్ నంబర్ 1071/2026 ద్వారా కొనుగోలు చేసినట్లు నివేదికలో ఉంది. మొత్తం 0.02 ఎకరాలు ఆయన పట్టాదారు పాస్‌బుక్‌లో ప్రతిబింబించాల్సి ఉండగా, అందులో కనిపించలేదని అధికారులు పేర్కొన్నారు.

**ఏ మాడ్యూల్ ద్వారా బదలాయింపు?**

ప్రస్తుతం బింగి కరుణాకర్ పేరుపై సర్వే నంబర్ 319/ఎస్/1/1లో 1.32 ఎకరాలు, 329/=/2/1లో 4.09 ఎకరాలు నమోదై ఉన్నట్లు పరిశీలనలో తేలినట్లు నివేదికలో పేర్కొన్నారు. అయితే ఈ భూములు భూభారతి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఏ మాడ్యూల్ ద్వారా కొనుగోలు చేయబడినవి లేదా ఆమోదించబడినవి కాదని అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఎఈ భూముల బదలాయింపులకు సంబంధించిన వివరాలు, ప్రక్రియపై పూర్తిస్థాయి పరిశీలన జరిపి తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజాపేట తహసీల్దార్ భువనగిరి ఆర్డీఓకు నివేదిక సమర్పించారు. ఈ వ్యవహారం భూభారతి పోర్టల్ నిర్వహణ, భూముల వివరాల భద్రత, రైతుల హక్కుల పరిరక్షణపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి




**ఆచంట తొలివెలుగు,** మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి గంజాయిని నిర్మూలించండి మన దేశ భవిష్యత్తును కాపాడండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ, వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, అన్నారు . మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినడంతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని ఆమె అన్నారు. "గంజాయిని నిర్మూలించండి మన దేశ భవిష్యత్తును కాపాడండి, డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అనే నినాదంతో యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం పెనుమంట్ర మండలం మార్టేరు సెంటర్ నుంచి ఆచంట ఏఎంసీ వరకు మార్టేరు యూత్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సారథ్యంలో నిర్వహించిన 8కె రన్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు యువతతో కలిసి 8కె రన్ లో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై యువత, ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు మరియు ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు పదార్థాలు యువతను ఏ విధంగా ఆకర్షించి వారి జీవితాలను నాశనం చేస్తున్నాయో విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు ఒత్తిడి తదితర కారణాలతో మత్తు పదార్థాలకు బానిసలు అయితే భవిష్యత్తులో తీవ్ర ప్రభావం ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కళాశాలలోనూ తరచు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు, యువతకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించి సమాచారం తెలిసినప్పుడు ప్రజలు భయపడకుండా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. సమాజంలో మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా చేయడానికి ప్రజల సహకారం అత్యంత కీలకమని అన్నారు.డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమానికి వేలాదిమంది విద్యార్థులు తరలిరావడం ఆనందంగా ఉందని స్థానిక శాసనసభ్యులు సారథ్యంలో రన్ ఇంత విజయవంతంగా సక్సెస్ కావడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గంజాయి, నల్లమందు తదితర మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పోలీసు, ఎక్సైజ్ శాఖలతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం ద్వారా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణకు 1972 హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం అందిస్తే ప్రత్యేక బృందాలు స్పందిస్తాయని అన్నారు.డ్రగ్స్‌ను పూర్తిగా రూపుమాపాలని మత్తుకు ఎవరు బానిస కాకూడదని ఒక సందేశం తో ప్రతి ఒక్కరి లో అవగాహన కల్పించుట కొరకు మార్టేరు నుంచి ఆచంట వరకు 8 కిలోమీటర్ల రన్ నిర్వహించటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి సుధాకర్, అడిషనల్ డి.ఎస్.పి విశ్వనాథ్, ఆచంట ఇ ఆర్ ఓ డా.కె సి హెచ్ అప్పారావు, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చియ్య,తాహసిల్దార్లు రాజరాజేశ్వరి, ఎన్ ఎస్ కుమార్, ఈగల్ ప్రత్యేక అధికారులు, ఏఎంసీ చైర్మన్ కేత సత్యవతి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్ బాబు, కర్రి అచ్యుత రామారెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, చిర్ల బాలాజీ రెడ్డి, వెలగల సత్తిరెడ్డి, వెలగల నగేష్, కర్రి కృష్ణారెడ్డి, మై గాపుల రాము,తోలేటి రాంబాబు, గొల్లపల్లి శ్రీను, దొంగ శ్రీను,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆచంట ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన కలెక్టర్ నాగ రాణి

**ఆచంట,తొలివెలుగు,**ఆచంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చూపిన ప్రత్యేక చొరవ, ఇచ్చిన మార్గదర్శకాలు సత్ఫలితాలను అందించాయి. గతంలో ఆసుపత్రిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు మెరుగైన సౌకర్యాలు, పారిశుధ్య ప్రమాణాల పెంపుపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. కలెక్టర్ సూచనలను స్ఫూర్తిగా తీసుకొని ఆసుపత్రి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పలు అభివృద్ధి చర్యలు చేపట్టారు. స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, మరుగుదొడ్లు, వ్యర్థాల నిర్వహణ, రోగులకు అందించే సౌకర్యాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారు. కలెక్టర్ స్వయంగా ఆసుపత్రిని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం, అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, వాటి అమలుపై దృష్టి సారించడం వల్లే ఆసుపత్రి పరిశుభ్రత ప్రమాణాలు



మరింత మెరుగుపడటానికి అవకాశం ఏర్పడిందని ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పేర్కొన్నాయి. ఆమె చొరవకు అనుగుణంగా చేపట్టిన సమష్టి కృషి ఫలితంగా ఆచంట సీహెచ్‌సీ రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆసుపత్రి అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తమైంది. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్న నేపథ్యంలో, ఆచంట సామాజిక ఆరోగ్య



కేంద్రం సాధించిన ఈ గుర్తింపు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర ఆసుపత్రులు కూడా ఆచంట సామాజిక ఆరోగ్య కేంద్రం ని స్ఫూర్తిగా తీసుకొని పారిశుధ్య నిర్వహణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



# శ్రీవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం తొలివెలుగు:** తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పెద్ద తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ .



**తాడేపల్లిగూడెం:తొలివెలుగు:** తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం పలికారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**జిల్లాలో 2,19,185 మంది లబ్ధిదారులకు రూ.95.38 కోట్లకు పింఛన్లు పంపిణీకి రంగం సిద్ధం**

**భీమవరం, తొలివెలుగు:** పశ్చిమ గోదావరి జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని




ఆమె అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ అక్టోబర్-2026 నెలకు గాను మొత్తం 2,19,185 మంది లబ్ధిదారులకు ?95.38 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రేపు ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సంబంధిత సిబ్బంది ద్వారా అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను చేపడతామని పేర్కొన్నారు.

**నియోజకవర్గ వారీగా పింఛన్ల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఆచంట నియోజకవర్గంలో మొత్తం మొత్తం 27890 మంది లబ్ధిదారులకు రూ 12.08 కోట్లు
భీమవరం నియోజవర్గంలో మొత్తం 29816 మంది లబ్ధిదారులకు రూ 13.02 కోట్లు
నరసాపురం నియోజకవర్గంలో మొత్తం 26413 మంది లబ్ధిదారులకు రూ 11.38 కోట్లు
పాలకొల్లు నియోజకవర్గంలో మొత్తం 9871 మంది లబ్ధిదారులకు రూ 4.21 కోట్లు
తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మొత్తం 30089 మంది లబ్ధిదారులకు రూ 13.26 కోట్లు
తణుకు నియోజకవర్గంలో మొత్తం 34472 మంది లబ్ధిదారులకు రూ 15.02 కోట్లు
ఉండి నియోజకవర్గంలో మొత్తం 33888 మంది లబ్ధిదారులకు రూ 14.64 కోట్లు

గణపవరం మండలంలో మొత్తం 8308 మంది లబ్ధిదారులకు రూ 3.70 కోట్లు వివిధ పెన్షన్ల ద్వారా లబ్ధిదారులకు అందజేయను ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పంపిణీలో పారదర్శకత, సమర్థత పాటించాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రదంగా సేవలు అందించాలని సూచించారు. పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, మర్యాదపూర్వకంగా పింఛన్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. పంపిణీ సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పింఛన్ సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.



## జిల్లాలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు.

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,తొలివెలుగు,** జిల్లాలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను గుర్తించి నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్టీడీ కంట్రోల్ ప్రోగ్రామ్" జిల్లా స్థాయి సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. హెచ్.ఐ.వి, ఎయిడ్స్, లైంగిక సంక్రమణ వ్యాధుల అదుపు, క్షయ, కుష్టు రోగాల నివారణ చర్యలు, తదితర కార్యక్రమాల పురోగతిపై 'దిశ' వ్యూహాత్మక ప్రణాళిక అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ యం.రవిబాబు, హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ సూర్యనారాయణ, జిల్లా జైలు అధికారులు, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కిషోర్ కుమార్, జిల్లా హెచ్ఐవి పాజిటివ్ నెట్వర్క్ ప్రతినిధులు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, ఐ. సి. టి. సి ప్రతినిధులు, ఎ ఆర్ టి మెడికల్ ఆఫీసర్స్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్.ఐ.వి పరీక్షలను తరచూ నిర్వహించాలని అన్నారు. హెచ్.ఐ.వి పాజిటివ్ తో గుర్తింపబడిన వారికి వెంటనే చికిత్స అందించాలని తెలిపారు. హెచ్ఐవి తో జీవిస్తున్న గర్భవతులకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయాలని వైద్య అధికారులకు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని తెలిపారు. ట్రాన్స్ జెండర్స్ అందరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండి హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ట్రాన్సజెండర్స్ అందరికీ స్వయం ఉపాధి కి సంబంధించిన పథకంలో భాగస్వామ్యం కల్పించాలని జిల్లా క్వార్టెర్లి బౌలింగ్ (ుఋుతీవతీశ్రీఎ దీశీఎశ్రీఱఅస్త్ర) శాఖ సూపర్డెంట్ కు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి కిరణ్, సి ఎస్ ఒ సాక్షి గోపాలరావు, సి పి ఒ కాళంగి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**నిడదవోలు,తొలివెలుగు,** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీవూ) నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో నిడదవోలులోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, విద్యార్థి జీవితం నాశనం కావడంతో పాటు దేశ భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఈగిల్ టీమ్ తూర్పుగోదావరి జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య మోహన్, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ూదీవూ రాజమండ్రి విభాగ్ కన్వీనర్ ఆకుల సత్య సాయి పాల్గొన్నారు.









## అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి: కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**నరసాపురంలో ఘనంగా 'అంగన్‌వాడీ ఉత్సవం'**

**అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలకు ఘన సన్మానం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎంపీ పాక సత్యనారాయణ, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**



**నరసాపురం,తొలివెలుగు,** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కొనియాడారు. వారి వేతనాల పెంపు అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా నరసాపురంలోని తెలగ కళ్యాణ మండపంలో 'అంగన్‌వాడీ ఉత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఎంపీ పాక సత్యనారాయణతో కలిసి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విశ్వగురువుగా ఎదుగుతోందన్నారు. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మాతా, శిశు మరణాలను తగ్గించడంతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి మాతృ వందన యోజన', 'పోషణ్ అభియాన్' వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద తొలి కాన్పుకు రూ.5,000, రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే రూ.6,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం తదితర పౌష్టికాహారానికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం తన వాటాను భరిస్తోందన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల కష్టానికి తగిన గౌరవం, ప్రోత్సాహం కల్పించేలా వారి వేతనాల పెంపు అంశాన్ని సంబంధిత పెద్దల దృష్టికి తీసుకెళ్తానని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పిల్లల పౌష్టికాహారానికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించలేదని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, జన్‌ధన్ యోజన, ముద్రా యోజన, బీమా యోజన వంటి పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు.

**భవిష్యత్ తరాల ఆరోగ్యమే లక్ష్యంగా 'సేవా సంకల్ప అభియాన్': ఎంపీ పాక సత్యనారాయణ**

భారతదేశ భవిష్యత్ తరాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉండాలనే లక్ష్యంతో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీ పాక సత్యనారాయణ తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలకు ఎన్డీఏ ప్రభుత్వం తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. బాత్రూమ్‌లు, తాగునీరు, ఫ్యాన్లు తదితర సదుపాయాలు లేని కేంద్రాలను గుర్తించి, వాటికి సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగవంతమైన అభివృద్ధి: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు, నూతన పరిశ్రమల ఏర్పాటు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీవాణి, తోట గంగరాజు, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నబత్తుల సత్యవతి, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళి, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, టీడీపీ నాయకులు కొవ్వలి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.ఇది న్యూస్‌పేపర్‌కు పంపే ప్రెస్ నోట్‌గా ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది.

## ఎస్సీ, ఎస్టీ దాడుల కేసుల విచారణ వేగవంతం చేయాలి

**జిల్లాలో మతసామరస్యాన్ని కాపాడాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**భీమవరం,తొలివెలుగు,** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులకు సంబంధించిన కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మతసామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. భీమవరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, విచారణలో జాప్యానికి తావులేకుండా చూడాలని, ముఖ్యంగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జ్‌షీట్ దాఖలు దశల్లో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీలను ఆదేశించారు. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 15, 2026 వరకు జిల్లాలో 12 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో నరసాపురం సబ్‌డివిజన్‌లో 6, భీమవరం సబ్‌డివిజన్‌లో 1, తాడేపల్లిగూడెం సబ్‌డివిజన్‌లో 5 కేసులు నమోదైనట్లు వివరించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు సూచించారు. బడి బయట ఉన్న విద్యార్థుల జాబితాలను కమిటీ సభ్యులకు అందజేయాలని తెలిపారు. అనంతరం జరిగిన మాన్యువల్ స్కావెంజర్స్ సమావేశంలో జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు లేరని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించేలా మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్ డి ఒ యం. సూర్యారావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణకుమారి, డీవీఎంసీ సభ్యులు కె.చిన్నపెద్దిరాజు, కె.రాజశేఖర్, ఎన్జీవో ప్రతినిధి వి.ఆశాజ్యోతి వివిధ సమస్యలను ప్రస్తావించారు. నరసాపురం సబ్‌డివిజన్‌లో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి అవసరమని సూచించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్ డి ఒయం. సూర్యారావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణకుమారి, డీవీఎంసీ సభ్యులు కె.చిన్నపెద్దిరాజు, కె.రాజశేఖర్, ఎన్జీవో ప్రతినిధి వి.ఆశాజ్యోతి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చంద్రకళ పతకం గెలవడం అభినందనీయం: కొల్లు రవీంద్ర

**కామన్వెల్త్ పోటీల్లో సత్తా చాటిన ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళ**

**చంద్రకళను అభినందించిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**పథకాలు సాధించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య**



**తొలివెలుగు, మంగళగిరి:** అంతర్జాతీయ క్రీడా వేదికలపై ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. కెనడాలో జరిగిన కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన రాష్ట్ర ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళను గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం సత్కరించారు. మరోవైపు, ఏషియన్ గేమ్స్‌లో ఏపీకి చెందిన స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, క్రీడాకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఏ్ఉందని స్పష్టం చేశారు. ఒలింపిక్స్‌లో ఏపీ అథ్లెట్లు పతకాలు సాధించేలా వారికి అన్ని విధాలా మద్దతు అందిస్తున్నామని తెలిపారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ అండగా నిలుస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కామన్వెల్త్ 75 కేజీల విభాగంలో చంద్రకళ రజతం గెలవడం అభినందనీయమని రఆయన కొనియాడారు. ఇదే సమయంలో, జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ఫైనల్లో చైనాపై 238-234 స్కోరు తేడాతో విజయం సాధించింది. ఈ జట్టులో ఏపీకి చెందిన వెన్నం జ్యోతి సురేఖ కీలక పాత్ర పోషించారు. ఆమెతో పాటు చికిత తనపర్తి, ప్రతిక ప్రదీప్ సభ్యులుగా ఉన్నారు. జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్‌లో నాలుగో స్వర్ణం కావడం విశేషం. ఈ విజయాలు రాష్ట్రానికి, దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయి.

## కాళీపట్నం భూముల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**మొగల్తూరు,తొలివెలుగు,** మొగల్తూరు మండలం కాళీపట్నం భూముల సర్వే పురోగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం తహశీల్దార్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని తహశీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూముల సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి స్థాయి ఖచ్చితత్వంతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మండల తహసిల్దార్ ఫరూక్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రేమను నిరాకరించిందని.. శంషాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై సహోద్యోగి దాడి

**విమానాశ్రయం నుంచి కారులో కిడ్నాప్ చేసిన సహోద్యోగి**

**మార్గమధ్యలో చితకబాది కిందకు తోసేసిన వైనం**

**గతంలోనే వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**

**తొలివెలుగు, హైదరాబాద్:** ప్రేమను నిరాకరించిందన్న నెపంతో ఓ యువకుడు, తన సహోద్యోగి అయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై దాడికి తెగబడ్డాడు. శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఝార్ఖండ్‌కు చెందిన 25 ఏళ్ల యువతి మాదాపూర్‌లో నివసిస్తూ, నగరంలోని ఓ ప్రముఖ ఐటీ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తోంది. అదే సంస్థలో పనిచేసే ఆకాశ్ అనే యువకుడు గత ఏడాది కాలంగా ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. నిందితుడి వేధింపులు భరించలేక బాధితురాలు గతంలోనే మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, అప్పట్లో అతను వెనక్కి తగ్గాడు. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బంధువుల ఇంటి నుంచి విమానంలో తిరిగి వస్తున్న ఆమెను శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఆకాశ్ అడ్డగించాడు. ఆమెను బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు తీసుకువెళ్లాడు. మార్గమధ్యంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆగ్రహించిన ఆకాశ్, యువతిపై పిడిగుద్దులతో విచక్షణారహితంగా దాడి చేశాడు. అనంతరం ఆమెను కారులో నుంచి కిందకు నెట్టేసి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీపం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు ఆకాశ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వీల్‌చైర్‌పై తల్లిని తోసుకుంటూ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన యువకుడు.. ఎందుకంటే?

**ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ఆగ్రహం**

**తల్లిని వీల్ చైర్‌పై ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లిన కొడుకు**

**మంచిర్యాల జిల్లా ఆసుపత్రిలో 5 గంటలపాటు చికిత్స అందించలేదని ఆరోపణ**

**అర్ధరాత్రి 2 కిలోమీటర్ల దూరం వీల్?చైర్‌పై తల్లిని తోసుకుంటూ వెళ్లిన యువకుడు**

**ఎమ్మెల్యే సిబ్బంది జోక్యంతో స్పందించిన ఆసుపత్రి అధికారులు**



**తొలివెలుగు, మంచిర్యాల:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై ఓ కుమారుడు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లికి గంటల తరబడి వైద్యం అందడం లేదని ఆరోపిస్తూ, ఆమెను వీల్?చైర్‌పైనే తోసుకుంటూ అర్ధరాత్రి వేళ స్థానిక ఎమ్మెల్యే నివాసానికి తీసుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన భూక్య రాజ్ కుమార్ తన తల్లి భూక్య బుజ్జి (55)ని మంగళవారం రాత్రి మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆమె ఆరోగ్యం విషమించడంతో అత్యవసర చికిత్స కోసం ఇక్కడికి తీసుకువచ్చారు. అయితే, ఆసుపత్రికి వచ్చిన సుమారు ఐదు గంటల వరకు కనీసం బెడ్ కూడా కేటాయించకుండా, తన తల్లిని వీల్?చైర్‌కే పరిమితం చేశారని రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. చికిత్స అందించాలని ఎంత వేడుకున్నా సిబ్బంది స్పందించలేదని, పైగా దీనిపై ప్రశ్నించినందుకు తనపై దాడికి ప్రయత్నించారని ఆయన ఆరోపించాడు. వైద్యుల తీరుతో తీవ్ర నిరాశకు గురైన రాజ్?కుమార్, దిక్కుతోచని స్థితిలో తన తల్లిని అదే వీల్‌చైర్‌పై సుమారు 2 కిలోమీటర్ల దూరం తోసుకుంటూ అర్ధరాత్రి వేళ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు నివాసానికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పటికీ, అక్కడి సిబ్బంది రాజ్?కుమార్‌తో మాట్లాడి వెంటనే ఆసుపత్రి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీధర్, బాధితురాలికి మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తల్లి, కుమారుడిని తిరిగి ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు.

## మరో వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావు.. పల్లాకు బాలకోటయ్య ఫిర్యాదు

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఒక పీఈటీ టీచర్‌ను ఇంటికి పిలిపించి, దుర్భాషలాడటమే కాకుండా కర్రతో దాడి చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య... టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, విస్సన్నపేట మండలం నరసాపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్న మేరుగు రమేశ్‌ను సెప్టెంబర్ 25న సాయంత్రం 6.30 గంటలకు డిప్యూటీ డీఈవో ద్వారా ఎమ్మెల్యే తన నివాసానికి పిలిపించుకున్నారు. అదే సమయంలో పాఠశాల హెడ్మిస్ట్రెస్ శోభలతను కూడా పిలిపించి దుర్భాషలాడినట్టు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం టీచర్ రమేశ్‌పై కర్రతో దాడి చేశారని ఆరోపించారు. పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించకుండా, స్థానిక టీడీపీ నేత గోటేటి సుబ్రహ్మణ్యంను పిలవడమే ఎమ్మెల్యే ఆగ్రహానికి కారణమని బాలకోటయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనతో బాధితులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని, ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారని తెలిపారు. అందువల్ల పార్టీపరంగా సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..

**వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు**

**కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు**

**రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి**

**ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల**

**అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి**



**తొలివెలుగు, మంగళగిరి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు. వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు. హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్‌అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం

# 'సర్'పై వివాదం వేళ.. 'ఇండియా' కూటమి 6 కీలక డిమాండ్లు




**పాత ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్**

**ఓటర్ల జాబితా మార్పుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని సూచన**

**ఓటరు తొలగింపుపై కారణాలు, అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్**

**ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలన్న 'ఇండియా' కూటమి**

**ఈసీపై అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలగాలని వ్యాఖ్య**

**తొలివెలుగు, ఢిల్లీ:** ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహరిస్తున్న తీరుపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరు ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. భవిష్యత్ ఎన్నికల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (SIR)కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకోవాలని ఇండియా కూటమి కోరింది. ఓటర్ల జాబితాలో జరిగే ప్రతి మార్పుపై పూర్తి పారదర్శకత ఉండాలని చెప్పింది. నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా చేర్పులు, తొలగింపులు, సవరణల వివరాలను బహిరంగంగా ఉంచాలని డిమాండ్ చేసింది. ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు కారణాలను తెలియజేయాలని కూటమి కోరింది. అలాంటి నిర్ణయంపై అప్పీల్ చేసుకునేందుకు సమర్థమైన విధానం ఉండాలని పేర్కొంది. పరిపాలనా లోపాలు, తగిన పత్రాలు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటి కారణాలతో అర్హులైన ఓటర్లు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరింది. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. యువత, తొలిసారి ఓటు వేయబోయే వారికి సులభంగా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరింది. ఎన్నికల వ్యవస్థలో సంస్థాగత జవాబుదారీతనం పెరగాలని ఖర్గే అన్నారు. అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం పనిచేయాలని డిమాండ్ చేశారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించారని ఖర్గే ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ స్పందించలేదని అన్నారు. పారదర్శకత స్థానంలో రహస్య విధానం రాకూడదని, ఒక్క వ్యక్తికి ఒక ఓటు, ఓటుకు సమాన విలువ అనే సూత్రం ఇండియా కూటమి పేర్కొంది.

## డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో కీలక మలుపు..

**8 మందిపై బినామీ చట్టం కింద కేసులు.. దేశంలోనే ఇదే తొలిసారి!**

**సస్పెండైన డీఎస్పీ భీమ్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం**

**ఏసీబీ దర్యాప్తుతో పాటు రంగంలోకి దిగిన ఆదాయపు పన్ను శాఖ**

**భీమ్‌రెడ్డి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై కేసులు నమోదు**

**దేశంలోనే తొలిసారిగా బినామీ చట్టం కింద ఈ తరహా కేసులు**

**ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించిన దర్యాప్తు సంస్థలు**

**తొలివెలుగు, హైదరాబాద్:** అక్రమాస్తుల కేసులో సస్పెండైన తెలంగాణ మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి వ్యవహారంలో దర్యాప్తు సంస్థలు దూకుడు పెంచాయి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు కొనసాగుతుండగానే, తాజాగా ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా రంగంలోకి దిగింది. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించారని అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ఈ చట్టం కింద ఇలాంటి కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి అని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ కేసులో దర్యాప్తు మరింత తీవ్రరూపం దాల్చింది. డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. జూన్ 27న కేసు నమోదైన తర్వాత తెలంగాణ, కర్ణాటకలోని 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.200 కోట్లకు పైగా విలువైన భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ ఆస్తుల గుర్తింపుతో కేసు తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఏసీబీ దర్యాప్తులో కొన్ని ఆస్తులు ఇతరుల పేర్లతో ఉన్నట్లు తేలింది. వీటి వెనుక భీమ్‌రెడ్డి పెట్టుబడులు ఉన్నాయనే అనుమానంతో అధికారులు బినామీ కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం కోర్టు నుంచి ప్రత్యేకంగా సెర్చ్ వారెంట్లు పొంది, భీమ్‌రెడ్డికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ వెంకటేష్ సహా మొత్తం 8 మంది ఇళ్లలో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఈ తనిఖీల్లో కీలకమైన ఆస్తుల పత్రాలు, నగదు, బంగారంతో పాటు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అందించిన సమాచారం ఆధారంగా ఐటీ శాఖ ఈ కేసులో కీలక అడుగు వేసింది. భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసింది. ఈ ఆస్తుల కొనుగోలుకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఆస్తులకు అసలు యజమాని ఎవరు? వాటిని ప్రస్తుతం ఎవరు నియంత్రిస్తున్నారు? అనే కోణాల్లో ఐటీ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. బినామీ చట్టం కింద కేసులు నమోదైన నేపథ్యంలో, దర్యాప్తులో ఆరోపణలు రుజువైతే సంబంధిత ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఈ కేసులో సుమారు 57 రోజుల పాటు చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న భీమ్‌రెడ్డి, సెప్టెంబర్ 1న బెయిల్‌పై విడుదలయ్యారు. అయినప్పటికీ, ఆయనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువే రూ.200 కోట్లకు పైగా ఉండగా, బినామీ ఆస్తులు కూడా వెలుగులోకి వస్తే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏసీబీ, ఐటీ శాఖలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## తెనాలి యువకుల కేసులో తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: గోరంట్ల మాధవ్

**బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మాధవ్ డిమాండ్**

**చట్టాలను కాకుండా లోకేశ్ 'రెడ్ బుక్'ను పోలీసులు అమలు చేస్తున్నారని ఆరోపణ**

**పోలీసు వ్యవస్థ గౌరవాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శ**

**తొలివెలుగు, గుంటూరు :** తెనాలిలో నలుగురు దళిత యువకులపై పోలీసులు జరిపిన దాడి ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతిని గురి చేసిందని వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. నలుగురు యువకులను కోర్టు నిర్దోషులుగా తేల్చడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని చెప్పారు. ఈ ఘటనలో బాధితులు ఎదుర్కొన్న అవమానానికి, మానసిక క్షోభకు చంద్రబాబు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గతేడాది నలుగురు యువకులను పోలీసులు రోడ్డుపై దారుణంగా కొట్టిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని గోరంట్ల మాధవ్ గుర్తుచేశారు. ఈ కేసులో కోర్టు యువకులను నిర్దోషులుగా విడుదల చేయడంతో, ప్రభుత్వం వారిపై తప్పుడు కేసు బనాయించిందని స్పష్టమైందన్నారు. బాధితుల గౌరవానికి, ఆత్మగౌరవానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రజల హక్కులను కాలరాస్తోందని గోరంట్ల మాధవ్ ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత వంటి చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులు, వాటిని పక్కనపెట్టి నారా లోకేశ్ నియంత్రణలో ఉన్న 'రెడ్ బుక్'ను అమలు చేస్తున్నారని విమర్శించారు. కొందరు అధికారులు ప్రభుత్వ పెద్దలకు జీ హుజూర్ అంటూ పోలీస్ శాఖ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.





## ఘుమఘుమలాడే 'సొరకాయ సర్వపిండి'

తెలంగాణ పల్లెటూరి వంటలంటేనే నోరూరించే రుచులు, ఆరోగ్యానికి మేలు చేసే సంప్రదాయ పద్ధతులు గుర్తుకొస్తాయి. అందునా కట్టెల పొయ్యి మీద చేసే సాంప్రదాయ వంటకాల్లో "సర్వపిండి"కి ఉండే క్రేజ్ స్పెషల్. సాధారణంగా ఉల్లిగడ్డలతో చేసే సర్వపిండి అందరికీ తెలుసు.. అయినా తాజా సొరకాయ తురుముతో తయారు చేసే 'సొరకాయ సర్వపిండి' ఇప్పుడు సరికొత్త ట్రెండ్‌గా మారింది. ఇది కేవలం జిహ్వాచాపల్యాన్ని తీర్చడమే కాదు.. శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలను సైతం అందిస్తుంది. ఇది ఎలా చేయాలో ఈ స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం.స్వచ్ఛమైన బియ్యం పిండిలో తాజా సొరకాయ తురుమును కలపాలి. ఇలా చేయడం వల్ల పిండికి మంచి మెత్తదనం, తేమ వస్తాయి. దీనికి పల్లీలు, నువ్వులు, ముందే నానబెట్టుకున్న శనగపప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు జోడించాలి. మసాలా కోసం అప్పటికప్పుడు రోట్లో నూరిన జీలకర్ర-వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి పేస్ట్, తగినంత ఉప్పు వేసి పిండిని ముద్దలా కలుపుకోవాలి. సొరకాయలోనే తగినంత నీటి శాతం ఉండటం వల్ల అదనంగా నీళ్లు పోయకుండా సొరకాయ రసంతోనే పిండిని కలపడం దీని స్పెషల్.

**కట్టెల పొయ్యిపై దోరటి కాల్పు:**

మందపాటి సర్వపిండి గిన్నె లేదా అల్యూమినియం పాత్రకు కొద్దిగా నూనె రాసి, పిండిని పల్చగా ఒత్తుకోవాలి. పిండి మధ్యలో చిన్న చిన్న రంధ్రాలు చేసి, అందులో నూనె చుక్కలు వేసుకోవాలి. దీనివల్ల వేడి అన్ని వైపులా సమంగా చేరి సర్వపిండి లోపలి వరకు కరకరలాడుతూ, దోరగా కాలుతుంది. అంతే అదిరిపోయే ఘుమఘుమలాడే సొరకాయ సర్వపిండి రెడీ అయిపోతుంది. దీనిని కట్టెల పొయ్యిపై నెమ్మదిగా కాల్చుకోవడం వల్ల వచ్చే ఆ సహజమైన పొగ సువాసన, అడుగున ఏర్పడే దోరటి పెళుసుదనం దీనికి అద్భుతమైన రుచిని తెచ్చిపెడతాయి. డీప్ ఫ్రై స్నాక్స్‌కు బదులుగా తక్కువ నూనెతో, పోషకాలతో రెడీ అయ్యే ఈ 'సొరకాయ సర్వపిండి' ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా లేందటే సాయంత్రం వేళల్లో టీతో పాటు తీసుకోవడానికి బెస్ట్ హెల్తీ ఆప్షన్‌గా పని చేస్తుంది.

## రాగి తింటున్నా పోషకాలు అందడం లేదా? మీరు చేసే ఈ చిన్న పొరపాట్లే కారణం!

రాగి ఆరోగ్యానికి ఎంతో మంచిదని మనందరికీ తెలుసు. ప్రోటీన్, ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే రాగిని తింటే కడుపు నిండిన భావన ఎక్కువ సేపు ఉంటుంది. అందుకే ఫిట్‌నెస్ ప్రేమికుల్లో దీనికి చాలా డిమాండ్ ఉంది. ఎముకలను బలంగా ఉంచే క్యాల్షియం, జీర్ణక్రియను మెరుగుపరిచే ఫైబర్ రాగిలో సమృద్ధిగా ఉంటాయి. గ్లూటెన్-ఫ్రీ కావడంతో గోధుమలు పడని వారికి ఇది ఒక గొప్ప ప్రత్యామ్నాయం. అయితే, రాగిని మనం ఎలా వండుకుని తింటున్నామనే దానిపైనే మన శరీరానికి అందే పోషకాలు ఆధారపడి ఉంటాయి. చాలామంది రాగిని సరైన పద్ధతిలో తినక పొరపాట్లు చేస్తుంటారు. రాగిలో ఉండే ఫైటేట్స్, టానిన్లు అనే కాంపౌండ్లు క్యాల్షియం, ఐరన్లను పట్టి ఉంచుతాయి. దీనివల్ల శరీరం ఆ పోషకాలను సరిగ్గా గ్రహించలేదు. పొడి పొడిగా ఉన్న రాగి రొట్టెలు లేదా డ్రై దలియా తినడం, రాగిని సరిగ్గా ఉడికించకుండా పచ్చి వాసన వచ్చేలా అరకొరగా ఉడికించి తినడం, రాగి తిన్న వెంటనే టీ లేదా కాఫీ తాగడం, మైదా-చక్కెర కలిపిన రాగి కుకీస్ తినడం లాంటివి మనం చేసే పెద్ద పొరపాట్లు. వీటివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు రావడమే కాకుండా రాగి నుంచి రావలసిన అసలైన పోషకాలు లభించవు. రాగిని సరైన పద్ధతిలో తింటేనే దాని పూర్తి ప్రయోజనాలు అందుతాయి. రాగి పిండిని మజ్జిగలో లేదా పెరుగు నీళ్లలో కలిపి రాత్రింబవళ్లు (సుమారు 8 నుంచి 10 గంటలు) నానబెట్టి పులియబెట్టాలి. మరుసటి రోజు ఉదయం దాంతో దోసె, అంబలి లేదా జావ (కూజ్) చేసుకోవచ్చు. మొలకెత్తించిన రాగి పిండిని వాడటం కూడా చాలా మంచిది. రాగిని కనీసం 8 నుంచి 10 నిమిషాల పాటు బాగా ఉడికించాలి. అది జిగటగా, మెరుస్తూ (స్త్రశ్రీశీంంఎ), పచ్చి వాసన పూర్తిగా పోయేంత వరకు ఉడకాలి. సరిగ్గా ఉడికిన తర్వాత కాస్త చల్లారాక అందులో కొద్దిగా నిమ్మరసం, ఒక చెంచా నెయ్యి లేదా కరివేపాకు చేర్చుకుని తింటే రుచితో పాటు ఆరోగ్యమూ లభిస్తుంది. రాగిని ఉదయం అల్పాహారంలో లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం అత్యుత్తమం. వారానికి 3 నుంచి 4 సార్లు ఒక చిన్న కప్పు పరిమాణంలో తింటే సరిపోతుంది. రాగి తిన్న తర్వాత టీ లేదా కాఫీ తాగడానికి మధ్య కనీసం ఒక గంట విరామం ఉండాలి, లేదంటే అవి ఐరన్ శోషణను అడ్డుకుంటాయి. రాత్రి సమయంలో పొడి రొట్టెలు కాకుండా తేలికగా అరిగే జావ లేదా దలియా రూపంలోనే తీసుకోవాలి. ఈ విధంగా పులియబెట్టి, బాగా ఉడికించి తినడం వల్ల ఫైటేట్స్ తగ్గి, క్యాల్షియం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా కడుపు తేలికగా ఉండి, ఎక్కువ సేపు శక్తి లభిస్తుంది. సరిగ్గా వండుకుని తింటే రాగిలోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి, ఆకలిని అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే క్యాల్షియం ఎముకలకు, ఐరన్ హిమోగ్లోబిన్ తయారీకి ఎంతగానో తోడ్పడతాయి. అయితే, కేవలం రాగి మాత్రమే తింటే అన్ని పోషకాల లోపాలు తీరిపోవనుకోవడం పొరపాటు, దీనితో పాటు సమతులాహారం (బ్యాలెన్స్‌డ్ డైట్) తీసుకోవడం చాలా ముఖ్యం. రాగి ఎంతో పౌష్టికాహారమే అయినప్పటికీ, దాన్ని ఏదో వ్యాధిని నయం చేసే మందుగా భావించకూడదు. ఒకవేళ మీకు నిరంతరం గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలు ఉంటే కేవలం ఆహారంలో మార్పులు చేయడమే కాకుండా డాక్టర్ లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది.



## పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్‌తో జాగ్రత్త.. కిడ్నీలకు ముప్పు!

చిన్నపాటి తలనొప్పి, జ్వరం లేదా జలుబు రాగానే వైద్యుడిని సంప్రదించకుండా నేరుగా మెడికల్ షాపునకు వెళ్లి నొప్పి నివారణ మందులు (పెయిన్ కిల్లర్లు), యాంటీబయోటిక్స్ కొనుగోలు చేసి వాడటం మన దేశంలో పరిపాటిగా మారింది. అయితే, ఈ సొంత వైద్యం అలవాటు మన ప్రాణాల మీదికి తెచ్చే పెద్ద సమస్యగా మారుతోందని వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించిన భారతీయ ఔషధ నియంత్రణ సంస్థ (జణూజూ) తాజాగా ప్రజలకు, వైద్యులకు , మెడికల్ షాపుల యాజమాన్యాలకు అత్యంత కీలకమైన హెచ్చరికలు, మార్గదర్శకాలను జారీ చేసింది. వైద్యుల పర్యవేక్షణ లేకుండా నాన్-స్టెరాయిడల్ యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ (చీూూ×ణం) అని పిలిచే పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్‌ను మితిమీరి వాడటం వల్ల మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (జణూజూ) స్పష్టం చేసింది. పరిశోధనల ప్రకారం, ఏళ్ల తరబడి సొంతంగా పెయిన్ కిల్లర్లు వాడే వారికి దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) వచ్చే ప్రమాదం 1.26 రెట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. దీనికితోడు అనవసరంగా యాంటీబయోటిక్స్ వాడటం వల్ల శరీరంలో 'యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్' పెరిగిపోతుందని, కాలక్రమేణా ఆ మందులు శరీరంలో అసలు పనిచేయని స్థితి ఏర్పడుతుందని హెచ్చరించింది. 'ఔషధాలు , సౌందర్య సాధనాల చట్టం' ప్రకారం ఈ రకమైన మందులను డాక్టర్ అధీకృత ప్రిస్క్రిప్షన్ ఆధారంగా స్వయంగా మందులు వాడే అలవాటును ప్రజలు తక్షణమే మానాలని సిడీఎస్‌సీఓ విజ్ఞప్తి చేసింది.



ముఖ్యంగా సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ ఏమాత్రం అవసరం లేదని, నొప్పి లేదా జ్వరం పదేపదే వస్తుంటే సొంత వైద్యం చేసుకోకుండా వైద్యుడిని కలిసి అసలు సమస్యను గుర్తించాలని సూచించింది. వైద్యులు సూచించిన వ్యవధి వరకే మందులు వాడాలని, గతంలో మిగిలిపోయిన పాత మాత్రలను వాడటం కానీ, ఇతరులకు ఇవ్వడం కానీ చేయకూడదని తెలిపింది. ఇప్పటికే మధుమేహం, అధిక రక్తపోటు, డీహైడ్రేషన్ లేదా మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న వారు, వయోవృద్ధులు పెయిన్ కిల్లర్లు తీసుకునే ముందు ఖచ్చితంగా డాక్టర్‌కు తమ పాత ఆరోగ్య వివరాలను తెలియజేయాలని పేర్కొంది.

**వైద్యులు, మెడికల్ షాపులకు కఠిన ఆదేశాలు**

రోగులకు మందులు రాసేటప్పుడు వైద్యులు వారి వయస్సు, ఆరోగ్య స్థితిని పరిగణనలోకి తీసుకోవాలని డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ ఆదేశించింది. సాధ్యమైనంత తక్కువ మోతాదులో, తక్కువ కాలపరిమితికి మాత్రమే పెయిన్ కిల్లర్లను సూచించాలని, గుండె , కిడ్నీ బాధితుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది. అదే సమయంలో, మెడికల్ షాపులు , పంపిణీదారులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా 'షెడ్యూల్ హెచ్' , 'షెడ్యూల్ హెచ్1' కేటగిరీకి చెందిన మందులను విక్రయించడాన్ని కఠినంగా నిషేధించింది. ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు మందుల వాడకంపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, రోగులకు సరైన కౌన్సెలింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తేవాలని స్పష్టం చేసింది.

## ఆన్‌లైన్ స్కామ్‌లకు చెక్ పెట్టేందుకు Truecaller కొత్త ఫీచర్.. నంబర్, లింక్, మెసేజ్ అన్నీ ఒకేచోట చెక్..




టెక్నాలజీ పెరగడంతో పాటు మోసాలు చేసే పద్ధతి కూడా మారిపోయింది.. ఏ లింక్ క్లిక్ చేస్తే ఏమి అవుతుందో కూడా తెలియని పరిస్థితి.. ఇక, ఏ నంబర్ మాటును.. ఏ క్రైమ్ పొంచిఉందో అనే ఆందోళన కూడా అందరినీ వెంటాడుతోంది.. అయితే, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, అనుమానాస్పద ఫోన్ నంబర్లను ముందుగానే గుర్తించేందుకు ప్రముఖ కాలర్ ఐడీ ప్లాట్‌ఫామ్ ఽతీబవఝఙశ్రీశ్రీవతీ కొత్త ూషఎ జష్టవవషఎవతీ ఫీచర్‌ను భారత్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. సెప్టెంబర్ 24న ప్రారంభమైన ఈ సేవ ద్వారా అనుమానాస్పద లింకులు, ఫోన్ నంబర్లు, మెసేజ్‌లను ఒకే చోట చెక్ చేసుకోవచ్చు. ఏదైనా అనుమానాస్పద వెబ్ లింక్ వస్తే దాన్ని ూషఎ జష్టవవషఎవతీలో పేస్ట్ చేసి అది ఫిషింగ్ ప్రయత్నమా కాదా తెలుసుకోవచ్చు. అలాగే అనుమానం ఉన్న ఫోన్ నంబర్‌ను చెక్ చేస్తే ఽతీబవఝఙశ్రీశ్రీవతీ డిటెక్షన్ టెక్నాలజీతో పాటు యూజర్ కమ్యూనిటీ నుంచి వచ్చిన రిపోర్టులను కూడా పరిశీలించి వివరాలను అందిస్తుంది. ఈ సేవలో 'ూషఎటవవవ' అనే ప్రత్యేక ఫీచర్ కూడా ఉంది. ఇతర యూజర్లు రిపోర్ట్ చేసిన స్కామ్‌లను ఇందులో చూడొచ్చు. దీంతో ప్రస్తుతం ఎలాంటి మోసాలు జరుగుతున్నాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అనుమానాస్పద ఘటనను యూజర్లు తమ మాటల్లో వివరించి రిపోర్ట్ చేయవచ్చు. ఇప్పటివరకు నంబర్‌ను గుర్తించడం, స్పామ్ కాల్స్‌ను బ్లాక్ చేయడానికే పరిమితమైన ఽతీబవఝఙశ్రీశ్రీవతీ.. ఇప్పుడు ఫోన్ నంబర్, లింక్, వాటి వెనుక ఉన్న అనుమానాస్పద కథనం వంటి మూడు అంశాలను ఒకే చోట పరిశీలించేలా ూషఎ జష్టవవషఎవతీను రూపొందించింది. సుమారు 500 మిలియన్ యూజర్ల కమ్యూనిటీ నుంచి వచ్చే సమాచారం కూడా ఈ సేవకు కీలకంగా ఉండనుంది. అంతేకాదు.. ఽతీబవఝఙశ్రీశ్రీవతీ భవిష్యత్తులో మరిన్ని భద్రతా ఫీచర్లను తీసుకురావడానికి పనిచేస్తోంది. ఇందులో భాగంగా స్క్రీన్‌షాట్‌లను అప్‌లోడ్ చేసి స్కామ్ వివరాలను పరిశీలించే ఫీచర్‌ను కూడా తీసుకురావాలని భావిస్తోంది. Truecaller CEO రిషిత్ ఝుంఝున్‌వాలా మాట్లాడుతూ.. ఏదో తప్పుగా ఉందని ప్రజలు గుర్తించినప్పుడు, వెంటనే స్పందించే ముందు వేగంగా చెక్ చేసుకునే అవకాశం అవసరమని తెలిపారు. ప్రస్తుతం ూషఎ జష్టవవషఎవతీ వెబ్‌సైట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది.

## మందుబాబులు, మందుపాపలు తప్పక తెలుసుకోవాల్సిన మ్యాటర్..!

కొంచెం తాగితే పర్లేదని కొందరు వాదిస్తారు.. డాక్టర్లే తాగమని చెప్పారని ఇంకొందరి వింత వాదన.. అయితే ఒక్క చుక్క ఆల్కహాల్ తాగినా అది అనారోగ్యమే. యాడ్ కంపెనీలు ప్రమోట్ చేసిన వాటిని నమ్మేసి..డాక్టర్లు కొంచెం తాగినా ఏంకాదని చెప్పేవారికి ఇదే హెచ్చరిక. ప్రోటీన్ బీర్ అయినా.. విటమిన్ విస్కీ అయినా అందులో ఆల్కహాల్ కలిస్తే అది చెడే చేస్తుంది కానీ..అవి తాగితే విరాట్ కోహ్లీ లాగా ఫిట్‌నెస్ వస్తుందని మోసపోకండి. ఎందుకంటే ఇప్పటివరకు బీర్ అంటే ఆల్కహాల్ లెబుల్ మాత్రమే. ఇకపై అదే బాటిల్ మీద ప్రోటీన్, ఎలక్ట్రోలైట్స్, తక్కువ క్యాలరీలు అనే పదాలు కనిపించబోతున్నాయి. ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న కాలంలో బీర్ కూడా తన రూపాన్ని మార్చుకుంటోంది. ప్రపంచంలోని అతిపెద్ద బీర్ కంపెనీల్లో ఒకటైన ఇన్‌బెవ్ కొత్త ప్రయోగానికి సిద్ధమైంది. చిన్న ప్యాక్‌లతో పాటు ప్రోటీన్, ఎలక్ట్రోలైట్స్ కలిపిన బీర్‌లను తీసుకురావాలని చూస్తోంది. బ్రెజిల్‌లో ఇప్పటికే స్పాటెన్ పేరుతో ప్రోటీన్ కలిపిన వెర్షన్‌ను తీసుకొచ్చింది. అంతేకాదు, ఆల్కహాల్ లేని బీర్‌లలో కూడా ప్రోటీన్, ఎలక్ట్రోలైట్స్ ఉపయోగించబోతున్నట్టు కంపెనీ చెబుతోంది. ఇక్కడే ఒక ఆసక్తికరమైన ప్రశ్న మొదలవుతుంది. ప్రోటీన్ అంటే మన శరీరానికి అవసరమైన పదార్థం. కండరాలను నిర్మించడానికి, దెబ్బతిన్న కణజాలాన్ని బాగుచేయడానికి అది అవసరం. ఎలక్ట్రోలైట్స్ కూడా శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్‌ను కాపాడటంలో కీలకం. కానీ మంచి పదార్థాన్ని బీర్‌లో కలిపినంత మాత్రాన బీర్ స్వభావం మారిపోదు. ముఖ్యంగా అందులో ఆల్కహాల్



ఉంటే ఈ లెక్క ఇంకా మారదు. ఎందుకంటే శరీరం ప్రోటీన్‌ను ఎలా ఉపయోగిస్తుందో ఒక విషయం, ఆల్కహాల్ శరీరంపై ఏం చేస్తుందో మరో విషయం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆల్కహాల్ 200కు పైగా వ్యాధులు, గాయాలు, ఆరోగ్య సమస్యలతో సంబంధం కలిగి ఉంది. కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని కూడా ఆల్కహాల్ పెంచుతుంది. అందుకే బీర్‌లో కొంత ప్రోటీన్ చేరిందని చూసి దాన్ని ప్రోటీన్ డ్రింక్‌లా ఊహించుకోవడం సైంటిఫిక్‌గా సరైన ఆలోచన కాదు. ఎలక్ట్రోలైట్స్ విషయంలో కూడా ఇదే కథ. ఎక్కువగా చెమట పట్టినప్పుడు లేదా శరీరం నీటిని, లవణాలను కోల్పోయినప్పుడు ఎలక్ట్రోలైట్స్ ఉపయోగపడతాయి. కానీ ఆల్కహాల్ మాత్రం శరీరం నుంచి నీరు బయటకు వెళ్లే ప్రక్రియను పెంచుతుంది. అంటే ఒక వైపు ఎలక్ట్రోలైట్స్‌ను జోడించి నీటి సమతుల్యత గురించి మాట్లాడుతూనే, మరో వైపు ఆల్కహాల్ ఆ బ్యాలెన్స్‌ను దెబ్బతీయగలదు. నిజానికి మారుతున్నది బీర్ ఫార్ములా కంటే మనం ఆరోగ్యాన్ని చూసే విధానం కావచ్చు. ఈరోజు ప్రోటీన్ అనే పదం జిమ్ దగ్గర నుంచి సూపర్‌మార్కెట్ వరకూ వచ్చింది. ఎలక్ట్రోలైట్స్ అంటే వెంటనే హైడ్రేషన్ గుర్తొస్తుంది. తక్కువ క్యాలరీలు అంటే వెంటనే ఆరోగ్యకరమైన ఎంపిక అనే భావన వస్తుంది. ఈ మూడు పదాలను ఒకే బాటిల్ మీద పెట్టినప్పుడు ఆ బాటిల్ గురించి మన మెదడులో ఏర్పడే చిత్రం కూడా మారుతుంది. అయితే ఒక చిన్న తేడా చాలా పెద్దది. బ్రెజిల్‌లో వచ్చిన స్పాటెన్ ప్రో లాంటి కొత్త ఉత్పత్తుల్లో ఆల్కహాల్ లేని వెర్షన్లు కూడా ఉన్నాయి. ఉదాహరణకు స్పాటెన్ ప్రోలో 350 మిల్లీలీటర్ల క్యాన్‌కు 10 గ్రాముల ప్రోటీన్ ఉంది. అందులో 75 శాతం హైడ్రోలైజ్డ్ వీ ప్రోటీన్, 25 శాతం హైడ్రోలైజ్డ్ కొల్లాజెన్ నుంచి వస్తుంది. కానీ ఆల్కహాల్ ఉన్న బీర్‌కు కేవలం ప్రోటీన్ లేదా ఎలక్ట్రోలైట్స్ జోడించడం మాత్రం దాని ఆరోగ్యపరమైన ప్రభావాన్ని మార్చదు. అందుకే ఇకపై బీర్ బాటిల్ మీద కనిపించే పెద్ద పదాల కంటే, మనం చూడాల్సిన చిన్న అక్షరాలు ముఖ్యమైనవి.

TGTEL/26/A6221
తొలివెలుగు
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. జాతీయపత్రిక
యాదాద్రి భువనగిరి గురువారం 01 అక్టోబర్ 2026



# పెదవులకు సర్జరీపై వెనక్కి తగ్గా.. సాయి పల్లవిని చూసి నేర్చుకున్నా: నివేదా పేతురాజ్

'మెంటల్ మది' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా పేతురాజ్, తన కెరీర్‌కు సంబంధించి కొన్ని సంచలన విషయాలను బయటపెట్టారు. ఒకానొక దశలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై, నటనకు పూర్తిగా గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఒకవేళ మళ్లీ అవకాశాలు రాకపోతే హిమాలయాలకు వెళ్లి ధ్యానం చేసుకుంటూ గడపాలని కూడా భావించినట్లు ఆమె చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆమె త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నివేదా తాజాగా తన గతాన్ని గుర్తుచేసుకుంటూ, 2023లో కొన్ని తప్పుడు నిర్ణయాలు, వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన డిప్రెషన్‌తో పాటు పానిక్ అటాక్స్‌ను ఎదుర్కొన్నానని వెల్లడించారు. ఆ పరిస్థితుల నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ సమయంలోనే సినిమాలకు దూరమవ్వాలనే ఆలోచన వచ్చిందని చెప్పారు. అదృష్టవశాత్తూ పరిస్థితులు అనుకూలించి మళ్లీ అవకాశాలు రావడంతో నటనపై దృష్టి సారించినట్లు వివరించారు. అంతేగాక కెరీర్ ఆరంభంలో తన రూపంపై అసంతృప్తితో పెదవులకు సర్జరీ చేయించుకోవాలని కూడా ఆలోచించినట్లు నివేదా తెలిపారు. ఈ విషయం గురించి తన వైద్యుడిని సంప్రదించగా, ఆయన తీవ్రంగా మందలించారని, భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి హెచ్చరించడంతో ఆ ఆలోచనను విరమించుకున్నానని అన్నారు. "సహజ సౌందర్యంతోనే సాయి పల్లవి, నిత్యామీనన్ వంటి నటీమణులు ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. వారిని చూశాక, నా రూపం గురించి నేను అనవసరంగా ఎందుకు ఆందోళన చెందుతున్నానో అర్థమైంది" అని నివేదా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకో విచిత్రమైన అనుభవం ఉందని, తాను ప్రతికూలంగా ఏదైనా ఊహించుకుంటే అది నిజమవుతుందని నివేదా పంచుకున్నారు. తన మాజీ ప్రియుడి విషయంలోనూ ఇలాంటిదే జరిగిందని, ఆ తర్వాత నుంచి ఎక్కువగా ఆలోచించడం మానేశానని ఆమె తెలిపారు. కష్టకాలం నుంచి బయటపడి ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీ అవ్వడం సంతోషంగా ఉందని నివేదా అన్నారు.





# మేడారంలో 'ది ప్యారడైజ్' టీమ్..

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన సంచలన చిత్రం 'ది ప్యారడైజ్' (ఌష్ట్రవ ్ఖుతీంఱంవ) బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా సక్సెస్ కావడంతో చిత్ర బృందం మొక్కులు తీర్చుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా తాజాగా హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ములుగు జిల్లాలోని మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు. మేడారం వెళ్లేముందు మొదట గట్టమ్మను దర్శించుకున్న నాని అనంతరం మేడారం బయలుదేరారు. ఇక అమ్మవార్ల సన్నిధికి చేరుకున్న నాని, శ్రీకాంత్, చిత్రబృందం వనదేవతలకు తమ బరువుకు తూగలా నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. మేడారంలో నాని, శ్రీకాంత్ ఓదెల పర్యటనకు సంబంధించిన విజువల్స్ మరియు ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'దసరా' తర్వాత వీరిద్దరి కాంబోలో వచ్చిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ కలెక్షన్లతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది.



# ఆ మాటకు అర్థం తెలిసింది!

'డ్రాగన్' చిత్రంతో యువతరానికి దగ్గరైంది అస్సామీ సొగసరి కయాదు లోహర్. ఇటీవల విడుదలైన 'ది ప్యారడైజ్' చిత్రంలో సుబ్బలక్ష్మిగా ఆమె ఆకట్టుకుంటున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాలోని తన పాత్ర, దర్శకుడి పనితీరుపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'కథ చెప్పే సమయంలో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల 'నా వర్కింగ్‌స్టైల్ విభిన్నంగా ఉంటుంది. సినిమా విషయంలో నేను కాస్త 'మ్యాడ్'గా ఉంటాను. నా స్టైల్‌కు సిద్ధంగా ఉంటేనే ముందుకు రండి' అంటూ సున్నితంగా హెచ్చరించారు. సినిమా షూటింగ్‌లో దర్శకుడు పనితీరు ఏమిటో తెలిసింది. 'మ్యాడ్' అనే మాటకు అసలైన అర్థం తెలుసుకున్నా. అవుట్‌పుట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీవ్రంగా శ్రమిస్తాడాయన. ఈ సినిమాలో చేసిన పాత్ర పట్ల సంతోషంగా ఉన్నా' అని కయాదు లోహర్ ఆనందం వ్యక్తం చేసింది.

# రజనీ 'ధర్మన్'లో రామ్..

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'ధర్మన్' సినిమా షూటింగ్ ప్రస్తుతం మైసూర్‌లో జరుగుతోంది. ఈ సినిమా సెట్స్ నుంచి నటి రాశీ ఖన్నా కొన్ని ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఈ ఫొటోలలో రజనీకాంత్‌తో పాటు టాలీవుడ్ నటుడు రామ్ పోతినేని కూడా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌లో ఆయన నటిస్తున్నారన్న వార్తలకు స్పష్టత వచ్చినట్లయింది. మైసూర్‌లోని తన దినచర్య గురించి రాశీ ఖన్నా తన పోస్ట్‌లో సరదాగా రాసుకొచ్చారు. "కొంతకాలంగా నేను మైసూర్‌లో గడుపుతున్న ప్రపంచం నుంచి చిన్న గ్లింప్స్.. తెల్లవారుజామునే రజనీ సర్, రామ్‌తో కలిసి వర్కౌట్స్. కొన్ని ఆలయాల సందర్శన, కొద్దిగా తిరగడం, కాస్త ఆట, చాలా నవ్వులు. ఇక, మైసూర్ దోశకు ప్రత్యేక స్థానం ఇవ్వాల్సిందే. dharman అని రాశీ ఖన్నా పేర్కొన్నారు. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. 'ధర్మన్' చిత్రంలో రజనీకాంత్ డాక్టర్ పాత్రలో కనిపించనుండగా, సిమ్రాన్ మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. చెన్నైలో మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం, ప్రస్తుతం మైసూర్‌లో నాలుగో షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటోంది. మైసూర్‌లో దాదాపు 10 రోజుల పాటు షూటింగ్ ప్లాన్ చేశారు. ఈ చిత్రాన్ని 2027 పొంగల్ (సంక్రాంతి) కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# వాయిదాపడ్డ కొరియన్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'హోప్'.. భారత్ లో కొత్త రిలీజ్ డేట్ ఇదే!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొరియన్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'హోప్' భారత్ లో విడుదల వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 25న థియేటర్లలోకి రావాల్సిన ఈ చిత్రాన్ని, అక్టోబర్ 23, 2026న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) నుంచి సెన్సార్ ప్రక్రియ పూర్తికావడంలో జాప్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం స్పష్టం చేసింది. సమాచారం ప్రకారం, ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌కు సెన్సార్ బోర్డు ఎలాంటి కట్స్ లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో డబ్ అవుతున్న వెర్షన్ల సర్టిఫికేషన్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఈ ప్రక్రియలకు తగినంత సమయం కేటాయించేందుకే విడుదల తేదీని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. 'ది చేజర్', 'ది ఎల్లో సీ', 'ది వైలింగ్' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు నా హాంగ్-జిన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఒక మారుమూల ఓడరేవు పట్టణంలో గుర్తుతెలియని వస్తువు కనుగొనబడిన తర్వాత చోటుచేసుకునే రహస్యమైన, ప్రమాదకరమైన పరిణామాల చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుంది. ఈ చిత్రంలో కొరియన్, హాలీవుడ్ పరిశ్రమలకు చెందిన భారీ తారాగణం నటించడం విశేషం. హ్వాంగ్ జంగ్-మిన్, జో ఇన్-సంగ్, జంగ్ హో-యోన్ వంటి కొరియన్ స్టార్లతో పాటు, హాలీవుడ్ నటులు మైఖేల్ ఫాస్‌బెండర్, అలిసియా వికాండర్, టేలర్ కిట్ష్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ చిత్రం 2026 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మే 17న ప్రదర్శితమై ప్రశంసలు అందుకుంది. అంతేకాకుండా, అమెరికాలో 7 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి, అత్యధిక వసూళ్లు సాధించిన కొరియన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ వారం యూకే, స్వీడన్, స్విట్జర్లాండ్‌లలో విడుదల కానుండగా, అక్టోబర్‌లో అర్జెంటీనా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా నవంబర్‌లో విడుదల కానుంది. ప్లస్ ఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఫోర్జ్ ఫిల్మ్స్, వెస్ట్‌వరల్డ్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని, భారత్‌లో స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ విడుదల చేస్తోంది. హాంగ్ క్యుంగ్-ప్యో సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కిమ్ సన్-మిన్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.




Printed, Published And Owned by **YAMJALA PRAVEEN**, Printed at **SRI VENKATESWARA PRINTING SOLUTIONS** 11-1/B/42, BPM Green Lands Colony, Shabari Gardens Back, Parvathapur, Medipally Mandal, Peerzadiguda, GHMC, Medchal Malkajgiri, Telangana - 500098. Published from 4-33, Near Hanuman Temple, Allapur Village, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri, Telangana - 508252. **Editor : YAMJALA PRAVEEN, PRGI No: TGTEL/26/A6221,** Ph. No: 9491134365. Email id: praveenyamjala1@gmail.com, Website: www.tholivelugu.com